ప్రజాశక్తి

బుధవారం 2 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరు దీక్షల్లో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు



నరసరావుపేట దీక్షల్లో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు

ఉక్కు జోలికొస్తే ఊరుకోం

గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాల్లో విద్యార్థి, యువజన సంఘాల దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన దీక్ష నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట దీక్షలను డాక్టర్ కొల్లా రాజమోహన్ పూలమాలలు వేసి ప్రారంభించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గాంధీపార్కు వద్దగల ధర్నాచౌక్‌లో దీక్షలను సిఐటియు, ఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.ఆంజనేయులు నాయక్, కె.రాంబాబు ప్రారంభించారు. దీక్షాపరులకు పూలమాలలేశారు. ఈ సందర్భంగా గుంటూరు దీక్షా శిబిరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.నాసర్‌జి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, పిడిఎస్‌యు నాయకులు మానస మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, ముఖ్యంగా విద్యార్థి, యువత పాత్ర కీలకమని గుర్తు చేశారు. అటువంటి విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే సహించబోమని హెచ్చరించారు. తక్షణమే ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఒకవైపు ప్రైవేటీకరణ చేయట్లేదని చెబుతూనే మరోవైపు 5 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారని, 2500 ఉద్యోగులను బదిలీ చేశారని మండిపడ్డారు. 32 మంది ప్రజల ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమ తెలుగు వారి ఆత్మ గౌరవం ప్రతీకన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను వైసిపి కాపాడలేకపోయిందని, తాము కాపాడతామని ఎన్నికలకు ముందు చెప్పిన టిడిపి ఇప్పుడు మాట మారుస్తోందని దుయ్యబట్టారు. ప్రైవేటీకరణ ఆపకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, సిఐటియు నాయకులు బి.లక్ష్మణరావు, కె.శ్రీనివాస్, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, మెడికల్స్ రిప్స్ యూనియన్ నాయకులు సలీం, గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగరాజు సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. సమీర్, నాయకులు నవిత, యశ్వంత్, పవన్, షంషేద్, ఎఐఎస్ఎఫ్ నాయకులు శశిధర్ కుమార్ పాల్గొన్నారు. నరసరావుపేట దీక్షా శిబిరంలో యువజన, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 1325 రోజులుగా పోరాటం జరుగుతోందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరానికి ప్రతీకగావున్న విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. మంత్రులు, అధికార పార్టీ నాయకుల ప్రకటనల్లో కుట్రలున్నట్లు తెలుస్తోందని విమర్శించారు. రాష్ట్రం నుంచి స్టీల్ సహాయ మంత్రిగా శ్రీనివాస్ వర్మ ఉన్నప్పటికీ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నడిపేందుకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. కుట్రలు మానుకోకుంటే ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. దీక్షలకు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్మిక సంఘాల నాయకులు శిలార్, శివకుమారి, మల్లీశ్వరి, రంగయ్య మద్దతు తెలిపారు. యువజన, విద్యార్థి సంఘాల నాయకులు ఆంజనేయరాజు, రాజ్‌కుమార్, సాయికుమార్, అమూల్య, శ్రీనివాస్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

వెయ్యి మంది ఉపాధికి గండి

- 12 నుంచి నూతన మద్యం విధానం
- ప్రభుత్వ దుకాణాల రద్దు-కొత్త దుకాణాలకు టెండర్లు
- గుంటూరు,పల్నాడు జిల్లాల్లో 256 దుకాణాలకు నోటిఫికేషన్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మద్యం దుకాణాలను రద్దు చేసి ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రెండు జిల్లాల పరిధిలో 256 దుకాణాలకు నోటికేషన్ విడుదల చేస్తూ జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2019కి ముందు ఉన్న విధానం మళ్లీ పునరుద్ధరించారు. గతంలో లాగే ప్రభుత్వ మద్యం దుకాణాలు లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నారు. ఈ నేపథ్యంలో గత నాలుగేళ్లుగా నిర్వహించిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న దాదాపు వెయ్యి మంది ఉద్యోగుల ఉపాధి ప్రశ్నార్ధకంగా మారింది. కొన్నిచోట్ల మంగళవారం నుంచి ఉద్యోగులు విధులకు హాజరుకాకపోవడంతో పలుచోట్ల దుకాణాలు పాక్షికంగా పనిచేశాయి.

తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా, ఎన్ని దరఖాస్తులైన చేసుకోవచ్చు. ప్రతి ఎక్సైజ్ స్టేషన్‌లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు డిజిటల్ అసిస్టెంట్ నియమించారు. రెండు జిల్లాల్లో కల్లుగీత వృత్తిదార్లకు 25 మద్యం షాపులు కేటాయించారు. గుంటూరులో ప్రీమియం లిక్కర్ స్టోర్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఇందుకోసం త్వరలో దరఖాస్తులు కూడా ఆహ్వానించునున్నారు. లాటరీలో మద్యం దుకాణం దక్కించుకున్న వారికి 20 శాతం మార్జిన్ ఇస్తారు. ఈనెల ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు

▶ 2లో

వైద్య పరిశోధనల కోసం తండ్రి భౌతికకాయం!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తండ్రి భౌతికకాయాన్ని వైద్య పరీక్షలు, నేత్ర దానానికి అప్పగించాడు ఓ కుమారుడు. రొంపిచర్ల మండలం వీరట్నం గ్రామానికి చెందిన కేతరాజుపల్లి నాగేశ్వరరావు (85) మంగళవారం అనారోగ్యంతో మతి చెందారు. కాగా మృతుని కుమారుడు వేమలయ్య తన తండ్రి మృతదేహాన్ని రొంపిచర్ల భగత్‌సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు సహకారంతో 'అమ్మ' నేత్ర అవయవ శరీర దానం ప్రోత్సాహక సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు, నేత్రాలను పెదకాకాని శంకర కంటి ఆస్పత్రికి అప్పగించారు. ఈ సందర్భంగా అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహక సంఘం పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్ సంద్రపాటి చలపతిరావు మాట్లాడుతూ వ్యక్తి మృతి అనంతరం కళ్లు కొన్ని గంటల వరకు బాగానే ఉంటాయని, వాటిని ఇతరులకు అమర్చే వీలుంటుందని చెప్పారు. శరీరాన్ని వైద్య ప్రయోగాలకు వినియోగించొచ్చన్నారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణంరాజు, శేషంరాజు, కె.శివరామ్, వెంకట సుబ్బరాజు, మస్తాన్‌వలి, మృతుని కుటుంబీకులు పాల్గొన్నారు.

ఒంటిచేత్తో నెట్టుకొచ్చి నేడు అచేతనంగా

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి కార్మికుడు బలి..
- ఆదుకుంటామని హామీనిచ్చి నిర్దయగా వదిలేసి..
- ఏడాదిన్నరగా కుమిలిపోతున్న కుటుంబం

ప్రజాశక్తి - కారంపూడి

కూలీ, నాలి చేసి కుటుంబాన్ని ఒంటిచేత్తో నెట్టుకొచ్చిన యువకుడు ఇప్పుడు అచేతనంగా మిగలడంతో ఆ కుటుంబం కుమిలిపోతోంది. ఒకప్పుడు తమను పోషించిన వారు ఇప్పుడు తమకే భారంగా మారడం నిత్యం కన్నీరు పెట్టిస్తోంది.. కారంపూడి మండలం పెదకొదమగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాకానివారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన వర్ల సాగర్‌కు పట్టిన దీన దుస్థితిపై వివరాల ప్రకారం.. సాగర్ కరెంటు పనులు చేసుకుంటూ విద్యుత్ మీటర్ రీడింగులు తీసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఏడాదిన్నర క్రితం పెదకొదమగుండ్లలో శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా విద్యుత్ తీగల తగులుతాయని విద్యుత్ నిలిపేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులు కోరారు. అప్పటికే తన వ్యక్తిగత పనులు మీద అత్తగారి ఊరైన చేజర్లకు వెళ్లిన సాగర్‌కు విద్యుత్ అధికారులు ఫోన్ చేసి తక్షణమే పెద్దకొదమగుండ్లకు రావాలని చెప్పారు. అయితే తాను అత్తగారి ఊరొచ్చినట్లు సాగర్ చెప్పినా వినిపించుకోని అధికారులు 'నువ్వు రాకుంటే నీకు పని లేకుండా చేస్తాం' అని అప్పటి విద్యుత్ అధికారులు వెంకటేశ్వర్లు, పరబ్రహ్మ చారి, రవి హెచ్చరించిన్నట్లు సాగర్ తెలిపాడు. విద్యుత్ రీడింగ్‌లు కూడా తీయకుండా చేస్తామని బెదిరించారని చెబుతున్నాడు. అధికారుల హుకుంతో తప్పనిసరి పరిస్థితుల్లో సాగర్ అదేరోజు పెద్ద కొదమగుండ్లకు వెళ్లాడు.

విద్యుత్ సరఫరా అవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సాగర్‌ను స్తంభం

▶ 2లో

ఇసుక అందుబాటులోకి తేవాలని 4న ధర్నా

8లో

కార్మికులు, బిల్డర్ల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు క్రెడాయ్ వినతి

పాఠశాలల్లో ఆటల సందడి

- 4 లో

కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళశారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. విద్యతోపాటు లక్ష్యాలకు అనుగుణంగా బాటలు-వేయడమే కృష్ణవేణి కళాశాల ముందున్న కర్తవ్యమన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో, క్రీడల్లో పతకాలు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. సినీ యాంకర్ అండ్ సింగర్ స్నిగ్ధ, సింగర్ ఉదయ్, యాంకర్ అను తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల డైరెక్టర్లు కె.నాసరయ్య, కె.వీరరాఘవులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటిచేత్తో నెట్టుకొచ్చి నేడు అచేతనంగా

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కించారు. సాగర్ స్తంభమెక్కిన మరుక్షణమే విద్యుత్ షాక్‌కు గురై కిందపడంతో తీవ్రగాయాలపాలై కోమాలోకి వెళ్లాడు. అతన్ని హాస్పిటల్‌కు తీసుకెళ్లిన అధికారులు ఎంత ఖర్చైనా భరిస్తామని నాడు సాగర్ కుటుంబీకులను నమ్మించారు. వైసిపి నాయకులు సమక్షంలోనూ మంతనాలు జరిపి వైద్యం ఖర్చులు భరిస్తామని, ఆరు నెలల్లోనే కోలుకునే విధంగా వైద్యం చేయిస్తామని హామీలిచ్చారు. రెండు మూడు నెలలు కోమాలో ఉన్న సాగర్ అనంతరం డిశ్చార్జి అయినా మంచానికే పరిమితమయ్యాడు. నడిసే, కనీసం లేచి కూర్చేలేని విధంగా సత్తువ కోల్పోయాడు. రెండు కాళ్ల పని చేయక, వెన్నెముక ఎముకలు పూర్తిగా దెబ్బతిని నిర్జీవుడిగా పడి ఉన్నాడు. సాగర్‌పై ఆధారపడి తల్లి వీరమ్మ, తండ్రి సామ్యేలు, భార్య కెజీయా, కుమారులు తేజు, హర్షాలు ఇప్పుడు ఏమీ పాలుపోలేని స్థితిలో దీనంగా బతుకీడుస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, సాగర్ పూర్తిగా కోలుకునేలా వైద్యంతోపాటు తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. సాగర్ దుస్థితికి కారణమైన అప్పటి అధికారులపైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల జాబితా

ప్రజాశక్తి-గుంటూరు : స్పెషల్ సమ్మరీ రివిజన్-2025కు సంబంధించి ఓటరు కార్డుల ఇంటింటి పరిశీలన, ఓటర్ల దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కారించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌కు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్‌లో సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటికే ఇంటింటికి ఓటరు కార్డుల వెరిఫికేషన్ 99.56 శాతం పూర్తయిందన్నారు. నిర్దేశిత సమయం పూర్తయిన ఓటరు దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి 5వ తేదీ నాటికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని చెప్పారు. పోలింగ్ బూత్‌ల జియో మ్యాపింగ్ అప్డేట్, రేషనలైజేషన్, మార్పులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రతిపాదన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టుకు కొర్రపాడు జెడ్‌పి విద్యార్థిని

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని కొర్రపాడు జెడ్‌పి పాఠశాల విద్యార్థిని ఇంటూరి వాసంతి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం జె.రమేష్ కుమార్ అండర్-17 పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. వాసంతితోపాటు శిక్షణిచ్చిన పిఇటి షేక్ కరీముల్లాను అభినందించారు.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

నియోజకవర్గ పరిధిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్టులో జడ్‌పి బాలికల హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. మాచర్ల మండల ప్రభుత్వ పాఠశాలల విభాగంలో స్థానిక జడ్‌పి బాలికల హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచినట్లు హైస్కూల్ హెచ్ఎం సకీనా మంగళవారం తెలిపారు. హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్‌లో ఆదర్శ, కిడ్స్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. దుర్గి మండల ప్రభుత్వ స్కూల్స్ స్థాయిలో ఓబులేశునిపల్లె జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో, ప్రైవేటు స్కూల్స్ విభాగంలో సాయి తేజ బ్రిలియంట్ హైస్కూల్ మొదటి స్థానంలో నిలిచినట్లు వివరించారు. వీరందరు అక్టోబర్ 27వ తేదిన జరిగే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ హెచ్ఎం హనుమంతురావు, జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆదినారాయణ, యుటిఎఫ్ నాయకులు కేశవరెడ్డి, సమతా విభాగ అధ్యక్షులు ఆయేషాసుల్తానా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మంగళవారంనిర్వహించారు. 18 పాఠశాలల నుండి 54 మంది హాజరైనట్లు మండల అధ్యక్షులు జి.కమలారామ్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాల నుండి రెండు టీములు, ప్రైవేటు పాఠశాల నుండి రెండు టీములు, రూరల్ నుండి రెండు టీమ్‌లను జిల్లాస్థాయికి ఎంపిక చేశామని, విజేతలకు బహుమతులు ప్రదానం చేశామని తెలిపారు. ఏపీ మోడల్ స్కూలు, జడ్పీ గర్ల్స్ హైస్కూలు, గీతాంజలి హైస్కూలు జిల్లా స్థాయికి పరీక్షలకు ఎంపికైనట్లు కార్యదర్శి రవికుమార్ చెప్పారు. ఎ.నాగేశ్వరావు, డాక్టర్ ఎల్.ఎన్.రావు, కన్వీనర్

భగవాన్‌దాస్, రిటైర్డ్ హెచ్ఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 16 పాఠశాలలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. సాతులూరుకు చెందిన ఈతరం పాఠశాల విద్యార్థులు షేక్ సుహాన, సిహెచ్ లోహిత, భువన విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. వీరిని పాఠశాల డైరెక్టర్స్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

చెక్‌డ్యామ్‌ను నిర్మించి పొలాలకు నీరివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని వితంరాజుపల్లి సిపిఎం గ్రామ మహాసభ మంగళవారం వీరపనేని నగర్‌లో అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.20 వేల పెట్టుబడి సాయం ఇంకా ఇవ్వలేదని అన్నారు. పలు సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలను ఆమోదించింది. వితంరాజుపల్లిలోని 2.50 ఎకరాలను శ్మశాన స్థలాన్ని విభజించి ఎస్సీలకు సగం, ఓసీ, బీసీలకు సగంగా కేటాయించాలని కోరారు. గణేష్‌పాలెం వద్ద కంలేరు వాగు చెక్ డ్యాం నిర్మించి 3 వేల ఎకరాల భూమికి సాగునీరు అందించాలని, కప్పకొండ చెరువు భూముల్లో ఆక్రమణలు అరికట్టి నడిగడ్డ ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేయాలని, తిమ్మాయపాలెం భారతపురం నడిగడ్డ వరకు, రామలింగాపురం గణేష్‌పాలెం ఆంజనేయ స్వామి గుడి వరకు తారు రోడ్డు నిర్మించాలని తీర్మానించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా పెనుమాల వెంకటేశ్వర్లును తిరిగి ఎన్నుకున్నారు. తొలుత సిపిఎం జెండాను ఎగురవేశారు. అనంతరం సిపిఎం జాతీయ ప్రధాన సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కె.హనుమంత్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, పి.వెంకటేశ్వర్లు, సాల్మన్, కె.ఏడుకొండలు, బి.లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

సిపిఎం మండల మహాసభ నిర్వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు, నాయకులు జి.మల్లీశ్వరి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై తీర్మానాలను మహాసభ ఆమోదించింది. బెల్లంకొండ-క్రోసూరు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని, వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా చిన్నం పుల్లారావును ఎన్నుకున్నారు. తొలుత సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి-తాడేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున ప్రజాదర్బార్‌కు 38వ రోజు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే ఉండవల్లిలోని లోకేష్ ఇంటి వద్ద బారులు తీరారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారంపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తుల నుంచి రూ.3 కోట్ల వరకు అప్పుగా తీసుకుని పరారైన గోరిజాల శ్రీనివాసరావును అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని పెదవడ్లపూడికి చెందిన మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్ కోరారు. పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన అక్కల శివశంకరరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లల్లోకి నీరు చేరి సామాగ్రి పూర్తిగా పాడైపోయాయని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మహానాడు ప్రాంత వాసులు కోరారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందలేదని, విచారించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. రోజువారీ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్న తాను ఇటీవల అనారోగ్యం బారిన పడ్డానని, భర్త కూడా లేని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆత్మకూరు వడ్డెరపాలెంకు చెందిన వేముల సీతమ్మ కోరారు. లారీ డ్రైవర్ గా జీవనం సాగించే తనకు రోడ్డు ప్రమాదం కారణంగా రెండు కాళ్లు కోల్పోయానని, ఎలాంటి బీమా పరిహారం అందలేదని మంగళగిరికి చెందిన సమ్మంగి బాలాజి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం కుటుంబపోషణ భారంగా మారిందని, ఆర్థిసాయం అందించడంతో పాటు ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వెయ్యి మంది ఉపాధికి గండి

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులను ఆయా ఎక్సైజ్ స్టేషన్ ద్వారా, లేదా నేరుగా ఇంటర్నెట్ ద్వారానే ఆన్‌లైన్‌లో పంపాలి. గుంటూరు జిల్లాలో 127 షాపులకు, పల్నాడు జిల్లాలో 129 షాపులకు మొత్తం కలిపి 256 ప్రభుత్వ మద్యం దుకాణాలకు రెండేళ్ల పరిమితి మేరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీనివాసులు వెల్లడించారు. ఆన్లైన్లో దరఖాస్తుల ప్రక్రియ ముగిసిన తర్వాత ఈనెల 11న గుంటూరు జిల్లాకు సంబంధించి నగరంలో వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో, పల్నాడు జిల్లాకు సంబంధించి నరసరావుపేటలో ప్రకాష్ నగర్‌లోని టౌన్ హాల్లో ఆయా జిల్లాల కలెక్టర్‌ల ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

దుకాణాల స్లాబ్ రేట్లు వివరాలు

గుంటూరు, పల్నాడు జిల్లాలో మద్యం షాపులకు సంబంధించిన స్లాబ్ రేట్లు జనాభా ప్రాతిపదికన నిర్ధారించారు. 10 వేల జనాభా కలిగిన ప్రాంతంలో రూ.50 లక్షలు, 50 వేల లోపు జనాభా కలిగిన ప్రాంతాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.65 లక్షలు, 5 లక్షల జనాభా పైన ఉన్న ప్రాంతాల్లో రూ.85 లక్షలు చొప్పున మొదటి సంవత్సరం, రెండో సంవత్సరంలో మరో 10 శాతం పెంచి ప్రభుత్వానికి రుసుం చెల్లించాల్సి ఉంటుంది. షాపులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని, లాటరీలో ఎంపికైన వ్యక్తి అదే రోజు ప్రభుత్వ స్లాబ్ రేట్లలో 6 వంతు చెల్లించాల్సి ఉంది. మిగిలిన మొత్తాన్ని ఆ ఏడాది కాలంలో ఆరు విడతలుగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి దరఖాస్తుదారుడు ఒక్కో దుకాణానికి రూ.2 లక్షలు తిరిగివ్వని డిపాజిట్ చెల్లించాల్సి ఉంది.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో 33, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో 19, పొన్నూరు 4, తెనాలి 11 దుకాణాలు కేటాయించారు. చేబ్రోలు 6, దుగ్గిరాల 5, గుంటూరు రూరల్ 2, కాకుమాను 2, కొల్లిపర 4, మేడికొండూరు 5, పెదకాకాని 4, పెదనందిపాడు 3, ఫిరంగిపురంలో 5, పొన్నూరు రూరల్ 3, ప్రత్తిపాడు 4, తాడికొండలో 5, తెనాలి రూరల్ 5, తుళ్లూరు 4, వట్టిచెరుకూరు 3 చొప్పున మొత్తం గుంటూరు జిల్లా పరిధిలో 127 షాపులు కేటాయించారు. పల్నాడు జిల్లాలో మొత్తం 129 దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. చిలకలూరిపేట 6, చిలకలూరిపేట రూరల్ 3, మాచర్ల 3, మాచర్ల రూరల్ 2, నరసరావుపేట 7, నరసరావుపేట రూరల్ 6, పిడుగురాళ్ల 4, పిడుగురాళ్ల రూరల్ 3, సత్తెనపల్లి 6, సత్తెనపల్లి రూరల్ 5, వినుకొండ 6, వినుకొండ రూరల్ 3 దాచేపల్లి 4, దాచేపల్లి రూరల్ 2, గురజాల 4, గురజాల రూరల్ 3, అమరావతి 5, అచ్చంపేట 4, బెల్లంకొండ 2, బొల్లాపల్లి3, దుర్గి 2, యడ్లపాడు 3, ఈపూరు 3, కారంపూడి 3, క్రోసూరు 4, మాచవరం 2, ముప్పాళ్ల 2, నాదెండ్ల 5, నకరికల్లు 4, నూజెండ్ల 3, పెదకూరపాడు 5, రాజుపాలెం 2, రెంటచింతల 2, రొంపిచర్ల 4, శావల్యాపురం 2, వెల్దుర్తి 3 షాపుల చొప్పున కేటాయించారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 256 షాపుల్లో 10 శాతం అనగా 25 షాపులను కల్లుగీత వృత్తిదార్లకు కేటాయించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, వెంటనే 25 షాపులకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయనుంది. వీరికి కూడా దరఖాస్తులను ఆహ్వానించి, వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించి, లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నూతన విధానం ప్రకారం అన్ని బ్రాండ్లపై ఎమ్మార్పీ నిర్ధారించి, ఆ ధరకే మద్యం అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విద్యార్థులు చెడు అలవాట్ల బారిన పడకుండా గమనించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యా సంస్థల్లో విద్యార్థుల కదలికలను ఉపాధ్యాయులు, యాజమాన్యాలు నిత్యం గమనించాలని చెడు అలవాట్ల బారిన పడకుండా చూడాలని జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ కోరారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన మీటింగ్ లో స్కూల్లో మరియు కాలేజీ వారు తెలియపరిచిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పోలీస్ డిపార్ట్మెంట్ పరంగా కొన్ని పోలీస్ డిజైన్ పోస్టర్లు తయారుచేసి వాటి గురించి స్కూల్స్ కాలేజీల యాజమాన్యాలకు వివరించారు. త్వరలో పాఠశాలల వద్ద నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. మఫ్టీలో , యూనిఫాంలో పోలీసులు నిఘా ఉంటుదన్నారు. ప్రతి సంస్థ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాల వినియోగం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎదైనా సంఘటన జరిగితే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 8688 831568 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. జిల్లా ఎస్‌పితో పాటు డిఎస్‌పిలు అబ్దుల్ అజీజ్ , జయరామ్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 554/2023 in O.S. 104/2018

బిట్వీన్:
Aremanda Prasanna Lakshmi
@ Devi Prasanna Lakshmi .... పిటీషనర్/వాది
And
Eda Sakuntalamma and another
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
R1 : Eda Sakuntalamma
W/o late Anji Reddy
R2 : Eda Srinivasa Reddy,
S/o Late Anji Reddy
Bothare R/o D.No. 2-71, Gorijavolu gunta palem village, Pedanandipadu Mandal, Guntur District.

పై నెంబరులో పిటీషనరు మీపై సదరు కోర్టులో ఫైనల్ డిక్రీ పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 28-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 28-10-2024

ఎ.విజయకుమారి,
ఎం.శ్రీనాథ్ రెడ్డి,
పిటీషనర్/వాది తరఫు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ నెం. 85019 76789

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి పట్టణ కాపురస్తులు నంబుల మహేష్, తండ్రి వెంకట రామ కోటేశ్వరరావు నుండి సమాచారం పొంది ఇందుమూలంగా తెలియుజేయునది ఏమనగా,

నాక్లయింటు పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారనీన్నీ, 2022వ సంవత్సరం డిసెంబర్‌లో నాక్లయింటు చెన్నారెడ్డి సురేష్ మరియు యర్రబోతుల దుర్గారావు అను వారు నాక్లయింటు నుండి షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేసియున్నారనీన్నీ, అనంతరం వారు సదరు షెడ్యూల్ ఆస్థిని కొనుగోలు చేయలేక నా క్లయింటుకు ఇచ్చిన అడ్వాన్సు డబ్బులను తిరిగి ఇవ్వమనగా, నాక్లయింటు తిరిగి ఇవ్వలేక వాటి స్థానంలో నాక్లయింటు సంతకాలు చేసిన ఖాళీ ప్రామిసరీ నోట్స్ మరియు ఖాళీ చెక్కులు తీసుకొని యున్నారనీన్నీ, అనంతరం నాక్లయింటు దఫాలు దఫాలుగా అడ్వాన్సు డబ్బులు ఇచ్చిననన్నూ పై తెలిపిన వారు నాక్లయింటు సంతకాలు చేసిన ఖాళీ ప్రామిసరీ నోట్స్ మరియు ఖాళీ చెక్కులు తిరిగి ఇవ్వకుండా పై తెలిపిన వారి స్నేహితుల చేత ఖాళీ చెక్కులను పూర్తి చేయించి కేసులు వేయించడం జరుగుతున్నదనీన్నీ, అలాగే నాక్లయింటుకు మరియు పైతెలిపిన వారికి సదరు విషయంపై గొడవలు కూడా జరిగియున్నాయనీన్నీ, అలాగే నాక్లయింటు ఆ మేరకు మిగిలిన కొన్ని చెక్కులు వాటి వివరాలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నగరంపాలెం బ్రాంచికి సంబంధించిన ఈ దిగువ నెంబర్ గల చెక్కులు నెం.504071 నుండి 504120(21 చెక్కులు) మరియు 281111 నుండి 281160 (21 చెక్కులు) మరియు 760746 నుండి 760795 (21 చెక్కులు) మరియు 816851 నుండి 816900 (21 చెక్కులు) మరియు 206686 నుండి 206710 (10 చెక్కులు) మరియు 512751 నుండి 512775 (10 చెక్కులు) నెంబర్ గల చెక్కులున్నూ అన్ని పై తెలిపిన వారు సంతకాలు చేయించుకొని వారి ఆధీనంలో ఉంచుకొని నాక్లయింటు డబ్బులు ఇచ్చిన వాటిని తిరిగి ఇవ్వకుండా హింసిస్తున్నారనీన్నీ, ఆ మేరకు ది. 09.12.2022వ తేదిన లేటర్ ద్వారా పై తెలిపిన చెక్కులు అన్ని రద్దుచేశారనీన్నీ, ఆ మేరకు నాక్లయింటు తగిన రశీదు కూడా పై తెలిపిన బ్యాంకు నుండి పొందియున్నారనీన్నీ, అలాగే నాక్లయింటు పై తెలిపిన నెంబర్ గల చెక్కులకు ఎటువంటి నగదు చెల్లింపులు జరపవద్దనీన్నీ, అలాగే అర్జీ ఇవ్వడమే కాక సదరు బ్రాంచి మేనేజర్ నుండి లిఖితపూర్వకమైన తిరిగు రశీదు కూడా పొందియున్నారనీన్నీ, అలాగే సదరు పై తెలిపిన సీరియల్ కలిగిన చెక్కులు ఎవరికైన తారసపడిన లేక కనపడిన వెంటనే నాక్లయింటుకు సమాచారం ఇవ్వవలసిందనీన్నీ, అందుకు భిన్నంగా సదరు చెక్కులను దుర్వినియోగం చేయాలని చూస్తే నాక్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు భాధ్యులు కాగలరనీన్నీ, అప్పటి నుండి నేటి వరకు పై తెలిపిన అకౌంట్కు సంబంధించి ఎటువంటి చెక్కులను నాక్లయింటు అకౌంటులో దాఖాలు చేయలేదనీన్నీ, అలాగే ఎవరు సదరు చెక్కులకు సంబంధించి ఎటువంటి సమాచారం కూడా నాక్లయింటుకు ఇవ్వలేదనీన్నీ, సదరు పై తెలిపిన చెక్కులను నా క్లయింటు చెల్లని చెక్కులుగా భావిస్తున్నారనీన్నీ, అట్లు కాకుండా అందుకు భిన్నంగా ఎవరైన వ్యవహరిస్తే అటువంటి వారిపై నాక్లయింటు తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారనీన్నీ ఇందు మూలంగా తెలియచేయడమైనది.

తేది: 01.10.2024.

నల్లిబోయిన ఆంజనేయులు,
న్యాయవాది, సత్తెనపల్లి.

దస్తావేజు పోయినవి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ కాపురస్తురాలు యక్కంటి వెంకట్రావమ్మ భర్త యక్కంటి సాంబిరెడ్డికి చెందిన వ్యవసాయ భూమికి సంబంధించిన దస్తావేజు పోయినవి. పెదకూరపాడు గ్రామంలో డి నెం 372-బి లోయ. 1.00 సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించి సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం 732/ 07-04-1980 పోయినది. 5-9-2024 తేదీన సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామం నుండి ఆటోలో సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
యక్కంటి వెంకట్రావమ్మ
భర్త యక్కంటి సాంబిరెడ్డి
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు: నరసరావుపేట
OS.No 15/2022

Between:
మోటపోతుల వీర వెంకట అనుదీప్ ......వాది
V/S
1) మోటపోతుల వెంకట సుబ్బమ్మ మరియు
6 గురు ఇతరులు .....ప్రతివాదులు

To,
D6) మధాలి శ్యామల (age 58) w/o సురేంద్ర,
R/o D.No: 3-341, బస్టాండ్ దగ్గర, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలో వాది ప్రతివాదులపై కుటుంబ ఆస్తులు భాగ పంపిణీ నిమిత్తం దావా దాఖలు చేయగా సదరు దావాలోని 6వ ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని 6వ ప్రతివాదికి దావా పై నోటీసులు పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 21-10-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున 6వ ప్రతివాది వాయిదా రోజున ఉదయం 10:30 గం. ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానం చేయుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా తేది: 21-10-2024

కొల్లిపల్లి భానుతేజ,
కొల్లిపల్లి కిరణ్ తేజ,
వాది తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం.9885047505.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), నరసరావుపేట వారి కోర్టులో...
I.A.No. 41/2024 IN I.A. No. 42/2024 IN O.S. 19/ 2024

బండ్లమూరి జగన్నాధరావు ...వాది/పిటీషనర్
Vs
బండ్లమూరి లీలావతి మరియు ఇతరులు
.... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To :
1) బండ్లమూరి కోటయ్య S/o కోటేశ్వరరావు, నివాసము ఇస్సప్పాలెం గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా, సెల్.నెం. 9494205431 (2వ ప్రతివాది/2వ రెస్పాండెంట్)
2) మండవ లక్ష్మి W/o ప్రసాద్, నివాసము డోర్ నెం. 1-1-6/11ఎ, బైపాస్ రోడ్డు, బరంపేట, నరసరావు పేట, పల్నాడు జిల్లా. (4వ ప్రతివాది / 4వ రెస్పాండెంట్).
3) చిరుమామిళ్ళ సుధారాణి W/o చంద్రశేఖర్, నివాసము 5-185, ఇస్సప్పాలెం గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. (5వ ప్రతివాది /5వ రెస్టాండెంట్).

పై నెంబరు దావాను భాగపంపిణీ నిమిత్తము, అడ్వకేట్ కమీషనర్ను నియమించమని, తదుపరి కట్టడములు చేయకుండా తాత్కాలిక ఇంజక్షన్ కావాలని, మీపై మరియు మిగతా నలుగురిపై పై దావా దాఖలు చేయగా సదరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున **ది.29-10-2024 వ తేదీ ఉ॥ 10-30 ని॥** లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడునని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా తేది. 29-10-2024

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.

శ్రీ కొండా సాంబశివరావు
శ్రీ కె. ఆనంద్ కుమార్,
శ్రీ యం. సుబ్బారావు
వాది తరుపు అడ్వకేట్స్
నరసరావుపేట.
సెల్.9440249056

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 6/2024 ఓ.యస్.నెం. 230/2019

బిట్వీన్ :
పాదర్తి వెంకట సుజాత... పిటీషనర్ / డిహెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు ... రెస్పాండెంట్/ జెడిఆర్

రెస్పాండెంట్/ జెడిఆర్ :
కొనకండ్ల కాశీ రామారావు, తండ్రి పూర్ణచంద్రరావు, శ్రీ ధనలక్ష్మి జ్యూయలర్స్, డోర్ నెం. 13-71, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్‌ను ఓ.యస్.నెం. 230/2019 లో పై కోర్టువారు జారీ చేసిన డిక్రీ బాకీని వసూలు చేసుకో గలందులకు పై కోర్టులో పిటీషనర్ మీపై దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌పై మీకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల మీరు స్వయంగా గానీ, లేక మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 21-10-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు / అభ్యంతరాలు తెలియపర్చు కొనవలసినది. లేనియెడల మీకు పరోక్షంగా పై కోర్టువారు పై నెంబరు అమలు పిటీషన్ తీర్మానించగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయడమైనది.

షేక్ ఈసా ప్రేమ్,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ నెం. : 77939 78646

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 7/2024 ఓ.యస్.నెం. 231/2019

బిట్వీన్ :
ఆరేటి మోహన్‌రావు... పిటీషనర్ / డిహెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు ... రెస్పాండెంట్/ జెడిఆర్

రెస్పాండెంట్/ జెడిఆర్ :
కొనకండ్ల కాశీ రామారావు, తండ్రి పూర్ణచంద్రరావు, శ్రీ ధనలక్ష్మి జ్యూయలర్స్, డోర్ నెం. 13-71, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్‌ను ఓ.యస్.నెం. 231/2019 లో పై కోర్టువారు జారీ చేసిన డిక్రీ బాకీని వసూలు చేసుకో గలందులకు పై కోర్టులో పిటీషనర్ మీపై దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌పై మీకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల మీరు స్వయంగా గానీ, లేక మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 21-10-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు / అభ్యంతరాలు తెలియపర్చు కొనవలసినది. లేనియెడల మీకు పరోక్షంగా పై కోర్టువారు పై నెంబరు అమలు పిటీషన్ తీర్మానించగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయడమైనది.

షేక్ ఈసా ప్రేమ్,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ నెం. : 77939 78646

పింఛన్ అందచేస్తున్న సిఇఒ, ఎంపిడిఒ తదితరులు

లాల్‌పురంలో పింఛన్ల పంపిణీని పరిశీలించిన జెడ్పీ సిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలంలోని లాల్‌పురంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ వి.జ్యోతిబసు పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పింఛన్ల పంపిణీని పరిశీలించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా జ్యోతి బసు చేతులమీదుగా క్లాప్ మిత్రాలను సన్మానించారు. అలాగే స్వర్ణాంధ్ర 2047 క్యూఆర్ కోడ్ కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి కె.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పిఎంవి మీనాక్షి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు: నరసరావుపేట.
IA.No:- 577/2022 IN OS.No 15/2022

Between:
మోటపోతుల వీర వెంకట అనుదీప్....పిటిషనర్/వాది
మరియు
1) మోటపోతుల వెంకట సుబ్బమ్మ మరియు
6 గురు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
R6) మధాలి శ్యామల (age 58) w/o సురేంద్ర,
R/o D.No: 3-341, బస్టాండ్ దగ్గర, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలో పిటిషనర్/వాది రెస్పాండెంట్స్ /ప్రతివాదులపై కుటుంబ ఆస్తులు భాగపంపిణీ నిమిత్తం దావా షెడ్యూలులో ఐటం నెం.3ను యాడ్ చేయమని పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ లోని 6వ రెస్పాండెంట్‌కు పిటిషనర్ ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు పిటిషన్‌లో 6వ రెస్పాండెంట్‌కు పిటిషన్ పై నోటీసులు పేపరు ప్రకటన ది.21-10-2024 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున 6వ రెస్పాండెంట్ వాయిదా రోజున ఉదయం 10:30 గం. ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా తేది: 21-10-2024

కొల్లిపల్లి భానుతేజ,
కొల్లిపల్లి కిరణ్ తేజ,
వాది తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం.9885047505.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల వారి కోర్టు
ఐ.ఎ. 491/2013 ఇన్ ఓ.యస్. నెం. 50/2012

పిటీషనర్లు : నీలిశెట్టి రాధాకృష్ణమూర్తి వగైరా
వర్సెస్
రెస్పాండెంట్లు : స్వామి మీనా కుమారి (డైడ్) వగైరా
R5: స్వామి భార్గవి సింధు నాగజ్యోతి ఉరఫ్ జ్యోతి, తండ్రి : హరిగోపాల్, సా॥ పిడుగురాళ్ళ.
R6 : తమ్మన శ్రీవల్లి now called as కొత్తూరి శ్రీవల్లి భర్త : హరిబాబు, వడ్డవల్లి, సత్తెనపల్లి.

పై నెంబరులో పార్టీషన్ డిక్రీని బట్టి ఫైనల్ డిక్రీ ఇప్పించమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసినందున పై రెస్పాండెంట్స్ అయిన R5 & R6 లకు నోటీసు నిమిత్తం ది. 17-10-2024న వాయిదా అయివున్నది. కావున సదరు తేదీన R5 & R6 రెస్పాండెంట్లు పై వారి కోర్టులో ఉదయం 10-30 గం.ల నుండి హాజరులో వుండి తమఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల వారి పరోక్షమందు కేసు తీర్మానించబడును.

వాయిదాతేది: 17-10-2024

యతిరాజు వెంకటేశ్వర్లు, అడ్వకేట్,
గురజాల - 522 415
సెల్ నెం : 7981373694

బెల్లంకొండ ఉపసర్పంచ్ రాజీనామా

ప్రజాశక్తి - బెల్లంకొండ

అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నానని బెల్లం కొండ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ సుబాని తెలిపారు. ఈ మేరకు మంగళవారం తన రాజీనామా లేఖను ఎంపిడిఒ హనిమిరెడ్డికి అందజేశారు. తాను గ్రామ వార్డు సభ్యునిగా కొనసాగుతానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్,, బెల్లంకొండ జ్యోతి సముద్రం, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు

భాష్యం బ్లూమ్స్‌లో ముందస్తు దసరా వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

చిన్న వయస్సు నుండే విద్యార్థుల్లో మన పండుగలు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పట్ల సరైన దృక్పదం కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు అనుగుణంగా భాష్యం బ్లూమ్స్ కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ వరలక్ష్మి అన్నారు. మంగళవారం ముందస్తు దసరా పండుగ నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దపంట్టేలా విద్యార్థులు నవదుర్గల వేషధారణలతో కనువిందు చేశారు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 68/2022

బిట్వీన్:
Thadiparthy Sree Ramamurthy .... పిటీషనర్
ఎదిరి
Divvela Jagan Mohan Rao and others
.... రెస్పాండెంట్స్

To,
R4 : Tirumala Reddy Ramesh Reddy, S/o Rami Reddy, D.No. 7-28-86, Ganganamma pet, Tenali.
R9 : Bhaskaruni Prasad, S/o Malakondaiah, D.No. 7-23, Yerraiahgari Building, Ganganamma pet, Tenali.
R10 : Neelisetty Hari, S/o Srinivasa Rao, C/o Subramaneswar Medical Agencies, Ganganamma pet, Tenali.
R13 : Bhaskaruni Nageswara Rao, S/o Raghavulu, D.No.14-21-23, Morrispet, Tenali.
R15 : Paruchuri Dana Venkata pavan Kumar, S/o Chinavenkata Ramaiah, D.no. 8-32, Opp. Radha Ice Company, Ganganamm pet, Tenali.
R16 : Alapati Sridhar, S/o Varma, D.No. 2-27-17, Ramalingeswarapet, Tenali.
R19 : Gatta Pallavi w/o Guptha, D.No. 1-137/5, Governorpet, Vijayawada.
R25 : Tatavarthy Venkata Guptha, S/o Guptha, D.No. 12-1-17, T.H. School Road, Ramalingeswara pet, Tenali.
R27: Kota Sambasiva Rao, S/o Basavaiah, Sekuru Village, Chebrolu Mandal.
R31 : Tadiparthi Krishna Rao, S/o Kutumba Rao, D.No. 14-21-24, Morrispet, Tenali.

పై నెంబరులో పిటీషనరు మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 15-10-2024

ఎ.విజయకుమారి,
ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
పిటీషనర్ తరఫు అడ్వకేట్స్, తెనాలి.
సెల్ నెం. 85019 76789

పొలంలో బుద్ధుని పాలరాతి శిల్పాలు

ప్రజాశక్తి - అమరావతి : మండల పరిధిలోని ధరణికోటలో పిచ్చయ్యకు చెందిన పొలంలో బుద్ధుని పాలరాతి శిల్పాలు మంగళవారం వెలుగు చూశాయి. వీటిపై సమాచారం అందుకున్న పురావస్తు శాఖాధికారులు అక్కడికి చేరుకున్నారు. పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సూర్యప్రకాష్ ద్వారా మ్యూజియంకు తరలించారు.

సాగర్ ప్రాజెక్ట్ సి అండ్ బి ఎఇఇ గా హిమబిందు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈగా బి.హిమబిందు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. హిమబిందు మాచర్ల పీడబ్ల్యూడీ కాలనీలో క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈగా విధులు నిర్వహించి సాగర్‌కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈగా పనిచేసిన కెవి కోటేశ్వరరావు మాచర్ల డిజైన్స్‌కు బదిలీ అయ్యారు. మెయిన్ కెనాల్ మనోటరింగ్ ఏఈఈగా వెంకట సుబ్బయ్య, సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ ఏఈఈగా అనితశ్రీ బాధ్యతలు చేపట్టారు. వాటర్ సప్లై ఏఈ గా పనిచేసిన లక్ష్మీనారాయణ దుగ్గిరాలకు, మెయిన్ కెనాల్ మోనిటరింగ్ ఏఈఈ యుగంధర్ వినుకొండకు, సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ ఏఈఈ బాబూమియా నెల్లూరులోని సోమశీలకు బదిలీ అయ్యారు.

గీతమ్స్‌లో ఘనంగా గాంధీజీ జయంతి

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక గీతమ్స్ హైస్కూల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. శాంతి, అహింస, స్వాతంత్ర్య సాధనలో గాంధీ కృషి గురించి విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కోటిరెడ్డి ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల్లో గాంధీజీ అగ్రగణ్యుడన్నారు. అన్ని మతాలు, కులాలూ ఒకటేనని గాంధీ చాటాడని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే 99.90 శాతం పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ప్రత్యేక సారంశ సవరణ-2025పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి సర్వే 99.90 శాతం పూర్తయిందని చెప్పారు. పెండింగ్ క్లైములు 7139 ఉన్నాయని, చనిపోయిన ఓటర్లు 5620 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణిచ్చామనిన్నారు. కార్యక్రమంలో జెసి సూరజ్ గనోరే, డిఆర్ఒ వినాయకం, ఆర్‌డిఒలు మధులత, మురళి, రమాకాంత్‌రెడ్డి, ఆర్‌వోలు శ్రీరాములు, వి.సుబ్బారావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలం పెదమక్కెనలో సెపక్‌తక్రా పోటీలు

రొంపిచర్లలో ఖోఖో

కారంపూడిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

పాఠశాలల్లో ఆటల సందడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో జరుగుతున్నాయి. వీటికి హాజరవుతున్న వందలాది మంది విద్యార్థులతో పాఠశాలలు కోలాహలంగా కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ చూపిన వారిని అండర్-14, 17, 19 విభాగాల్లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పెదమక్కెనలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-19 బాల బాలికల సెపక్‌తక్రా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి క్రీడాకారుల నుండి క్రీడా వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని చెప్పారు. పోటీలకు 11 జిల్లాల నుండి బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. సెపక్ తక్రా రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు శాప్ కోచ్ బి.శ్రీనివాసరావు, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకులు సి.మారుతి ప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.నరసింహారావు, నియోజకవర్గ కార్యదర్శి అనిల్ దత్తా నాయక్, రాష్ట్ర ఖోఖో అసోషియేషన్ కార్యదర్శి దాసరి కోటేశ్వరరావు, సర్పంచ్ మందడి అన్నపూర్ణమ్మ సాంబశివరావు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ రాష్ట్రజట్టుకు నాగసాయి మహేశ్వరి

సత్తెనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని టి.నాగసాయి మహేశ్వరి ఇటీవల వినుకొండలో జరిగిన అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో 8 గోల్స్ చేసి బెస్ట్ అవార్డు తీసుకున్నారు. దీంతోపాటు ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికవడంతో పాఠశాల హెచ్‌ఎం జె.మాధవీలత మంగళవారం అభినందించారు. జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన మహేశ్వరి జట్టును సెమీ ఫైనల్స్ వరకు తీసుకెళ్లగలిగినట్లు చెప్పారు. మహేశ్వరిని పిఇటిలు కె.సునీత, సిహెచ్.శివగోవర్ధన శాస్త్రీ అభినందించారు.

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14 ఖోఖో పోటీలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. 400 మంది క్రీడాకారులు పోటీపడగా 50 మంది పిఇటిలు పర్యవేక్షించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి సురేష్, హెచ్‌ఎం అనంత శివ, ఎస్‌ఎంసి కమిటీ చైర్మన్ బాలునాయక్, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు మోదిన్సా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థిని బి.శ్రీలక్ష్మి ఖోఖో అండర్-14 విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం బియం సుభానీ తెలిపారు. వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు శ్రీలక్ష్మి ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. శ్రీలక్ష్మిని విద్యా కమిటీ చైర్మన్ యిట్టె ఏడుకొండలు, పిటిటి సైదయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు అభినందించారు.

శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సత్తెనపల్లి మండలం గుడిపూడిలో ఇటీవల జరిగిన బాల్‌బ్యాడ్మిటన్ పోటీల్లో పసుమర్రుకు చెందిన శ్రీమద్ది కామయ్య జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పిఇటి పఠాన్ ఖాదర్ మస్తాన్ తెలిపారు. బాలుర విభాగంలో షేక్ రషీద్, బాలికల విభాగంలో షేక్ సుమయ్యా పర్వీన్, షేక్ రేష్మా ఎంపికయ్యారని, వీరు త్వరలో పశ్చిమగోదావరి జిల్లా పెదవేగిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ఈ మేరకు క్రీడాకారులను హెచ్‌ఎం వై.హనుమంతరావు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కె.సుదర్శనం, వైస్ చైర్మన్ గౌసియా, పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు జి.హరిబాబు అభినందించారు.

ప్రజాశక్తి - వినుకొండ

చిలకలూరిపేటలోని ఎఎంజి పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా బాస్కెట్బాల్ అండర్-14, 17, 19 పోటీల్లో వినుకొండలోని గుడ్‌షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు ఆరుగురు ప్రతిభ చూపారని డైరెక్టర్ డాక్టర్ ఇన్నారెడ్డి తెలిపారు. గత సోమవారం నరసరావుపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన గుంటూరు జిల్లా బాలికల జట్టు ఎంపికల్లోనూ ముగ్గురు విద్యార్థినులు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. అండర్-14 బాలుల జట్టుకు అఖిల్, మనోహర్, పవన్, నాగేశ్వరరావు, అండర్-14 బాలికల జట్టుకు పవిత్ర, జోషిత, అండర్-17 బాలికల జట్టుకు హాసిని, అండర్-19 బాలికల జట్టుకు భార్గవి, తేజేస్విని ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల వాసవి క్లబ్ నరసరావుపేట వారు పల్నాడు జిల్లా స్థాయిలో బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించగా తమ విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారన్నారు. ఈ మేరకు విద్యార్థుల అభినందన సభ నిర్వహించగా ప్రిన్సిపాల్ జి. లక్ష్మీసునీత మాట్లాడుతూ వినుకొండలో సుమారు రూ.7 లక్షలతో ఉన్నత ప్రమాణాలతో బాస్కెట్బాల్ కోర్టును తమ పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది బాస్కెట్ బాల్ క్రీడలో నలుగురు విద్యార్థులు, ఐదుగురు విద్యార్థినులు వివిధ స్థాయిల్లో ప్రతిభ చూపారని, మిగిలిన క్రీడలోనూ సుమారు 33 మంది జిల్లా స్థాయి పోటీలకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. క్రీడల్లో మంచి శిక్షణిస్తున్న పిఇటిలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఇన్చార్జి డి.వెంకట్రావు, ప్రైమరీ ఇన్చార్జి నాగమల్లేశ్వరి, ప్రమీల పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో నిర్మల ఇంగ్లీష్ మీడియం విద్యార్థి సత్తా

అథ్లెటిక్స్ అండర్-17 విభాగంలో నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి బి.హర్ష గోల్డ్ మెడల్ సాధించినట్లు సిస్టర్ సెలీన్ తెలిపారు. గత సోమవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని పెనుమాకలో జరిగిన పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్లు పరుగులో హర్ష ప్రతిభ చూపాడని, ఈ నెలలో శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నాడని చెప్పారు. హర్షను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సిసిలి, ప్రిన్సిపల్ సిస్టర్ రాణి గోవిందు, సిస్టర్ బెనడిక్టా, సిస్టర్ ఎల్సి చాకో, కోచ్ డి.అశోక్, పిఇటి పవన్ ఉపాధ్యాయులు అభినందించారు.

కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు హోలీ ఫ్యామిలీ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు స్థానిక హోలీ ఫ్యామిలీ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ విజయ్ రాణి మంగళవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత సోమవారం కుంచనపల్లిలో బాలబాలికలకు జరిగిన జిల్లాస్థాయి అండర్-14, అండర్-17 పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. వి.రిత్విక్ (10వ తరగతి), కె.కార్తీక్ వర్మ (6వ తరగతి), ఎ.హేమసాయి (5వ తరగతి), ఎన్.సుహాన్ (5వ తరగతి) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, నవంబర్‌లో అనంతపురం జిల్లాలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. హెచ్‌ఎం సిస్టర్ విజయరాణి, పిఇటి ఎస్.అచ్చిరెడ్డి, ఉపాధ్యాయినులు సిస్టర్ అరుణ జ్యోతి, పద్మ అభినందించారు.

ఓపీఎస్ సాధనే యుటిఎఫ్ లక్ష్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఓపిఎస్ సాధనే యూటీఎఫ్ లక్ష్యమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పునరుద్ఘాటించారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని స్థానిక బాపూజీ పాఠశాలలో మంగళ వారం పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన యుటిఎఫ్ తుళ్లూరు మండల జనరల్ కౌన్సిల్ జరిగింది. సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిపిఎస్ పరిధిలో ఉన్నారని, సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న వైసిపి ప్రభుత్వం హామీ విస్మరించి జిపిఎస్ అనే నూతన విధానాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. సిపిఎస్, జిపిఎస్‌కు తాము వ్యతిరేకమని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓపిఎస్ అంశం జాతీయ స్థాయిలో చర్చనీయాంశ మైందని, కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఓపిఎస్‌ను అమలుచేస్తామని ప్రకటించిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 117 జీవో తీసుకువచ్చి పాఠశాలలను నిర్వీర్యం చేసిందని, ప్రాథమిక పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ బాబు తాము అధికారంలోకి వస్తే 117 జీవో రద్దు చేస్తామని చెప్పడంతో ఆయనను కలిసి విన్నవించడం జరిగిందన్నారు. విద్యారంగానికి శాపంగా మారిన 117 జీవో రద్దు, 3, 4, 5 తరగతుల తరలింపు, తెలుగు, ఇంగ్లీష్ మీడియం అంశాలపై ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పడం జరిగిందని వివరించారు. వెయ్యి పాఠశాలల్లో పదవ తరగతిలో సిబిఎస్ఈ సిలబస్‌ను స్టేట్ బోర్డు పరిధిలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. 12వ వేతన సంఘం ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని లక్ష్మణరావు కోరారు.విద్యారంగ పరిరక్షణకు జరిగే ఉద్యమాలలో మహిళా ఉపాధ్యాయులు ఎక్కువమంది పాల్గొనాలని కోరారు.ఉద్యమాలకు ప్రజా మద్దతు చాలా ముఖ్యమని,ప్రజల సహకారం లేకుండా ఏ ఒక్క ఉద్యమం కూడా విజయవంతం కాదని అన్నారు. యూటీఎస్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఉపాధ్యాయులలో క్రీడా స్ఫూర్తిని కలిగించాలన్న సంకల్పంతో అక్టోబర్ 4,5,6 తేదీలలో గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వి రాజశేఖరరావు, టి ఆంజనేయులు, సిహెచ్ ఆదినారాయణ, అడివి శ్రీనివాసరావు, ఎం కోటిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి టి భాస్కరరావు, సీనియర్ నాయకులు కె రాజయ్య, మండల నాయకులు ఎ కోటేశ్వరరావు, వి ప్రసాద్, టి పూర్ణచంద్రరావు, పి వాణి, ఎం అశోక్, కె కొండయ్య పాల్గొన్నారు. తొలుత బాపూజీ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు ర్యాలీ గా లైబ్రరీ సెంటర్ వద్దకు వెళ్లి యూటీఎఫ్ జెండా ను ఎగురవేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు

కాజ మహాసభలో మాట్లాడుతున్న పాశం రామారావు

కాజ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని తీర్మానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇసుక అందరికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 4వ తేదీన మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. సోమవారం కాజా గ్రామంలోని సుందరయ్య భవన్లో సిపిఎం ఒకటివ, రెండు, మూడు శాఖల మహాసభలు సిపిఎం సీనియర్ నాయకులు ఆళ్ల సాంబి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సిపిఎం జెండాను ఆళ్ళ సాంబి రెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం నేతలు సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, నాయకులు సింహాద్రి స్వర్ణ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాఖ మహాసభలు గంగయ్య వాగు పూడిక తీయాలని, పుల్లయ్య నగర్ లో రోడ్లు డ్రైనేజీ వెంటనే ఏర్పాటు చేయాలని, నంబూరు రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని , ఎస్టి కాలనీ పుల్లయ్య నగర్ అండర్ పాస్ లో మురుగు నీరు నిలవ లేకుండా చూడాలని, జాతీయ రహదారి నుండి స్మశాన వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని, పుల్లయ్య నగర్ తూర్పు చెరువు వద్ద ఉన్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, పంచాయతీ కార్యాలయం వద్ద అండర్ పాస్ లో మురుగు నీరు నిల్వ లేకుండా రాక పోకలకు అంతరాయం లేకుండా చూడాలని, కొత్త కాలవ పై నంబూరు రోడ్డు లో శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి పునః నిర్మాణం చేయాలని, గాంధీ బొమ్మ సెంటర్‌లో రోడ్డు పగిలి పోయి డ్రైనేజీ సమస్య తలెత్తిందని వెంటనే పరిష్కరించాలని తీర్మానించారు. అనంతరం సభలో పాశం రామారావు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారములోకొచ్చిన ఈ వందరోజుల కాలంలో ప్రజలకు నష్టం చేకూరే విధంగా విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. అమరవీరుల స్ఫూర్తి తో సిపిఎం అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం మొదటి, రెండవ, మూడవ శాఖా కార్యాదర్శులుగా సింహాద్రి సుమ,తమ్మ ప్రసాదరెడ్డి, డి నరసింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు బి కోటేశ్వరి ప్రసంగించారు.

కాజలో జెండా ఆవిష్కరణ

టిడ్కో గృహాల రుణాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాలకు ఇచ్చిన బ్యాంకు రుణాలు రద్దు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. మంగళవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం శాఖ మహాసభ ఈ కాటమరాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో మంగళగిరి నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలని, కాళికాదేవి గుడి వద్ద రద్దీ పెరిగిందని ఇక్కడ సిగ్నల్ లైట్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, రాజీవ్ గృహకల్పలో మురుగుపారుదలకు కాలువలు నిర్మాణం చేయాలని తీర్మానించడం జరిగింది. అనంతరం శాఖ కార్యదర్శిగా టి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రసంగిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పాత మంగళగిరి శాఖా మహాసభ తీర్మానించింది. పాత మంగళగిరి సిపిఎం శాఖా మహాసభ ఎస్ కోటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం రాత్రి పాత మంగళగిరిలో జరిగింది. మహాసభలో పాత మంగళగిరి దళితవాడకు స్మశాన స్థలం కేటాయించాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, కొత్తగా వద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన కూటమి హామీని నెరవేర్చాలని మహాసభ తీర్మానించింది. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేయాలని, తీర్మానించడం జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా మున్నంగి చలపతిరావ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సభ్యులు ఏ సాంబశివరావు, కే రాజారావు, నాగబాబు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సిపిఎం నాయకులు వై కమలాకర్

వరద పరిహారం రూ.25 వేలకు పెంచాలి

ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌కు ఐద్వా వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇటీవల వచ్చిన వరదలకు తాడేపల్లి సుందరయ్య నగర్, మహానాడు, కృష్ణానది ఒడ్డున ఉన్న ఇళ్లన్నీ మునిగి ఇంట్లోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయని, ప్రకటించిన పరిహారం కూడా తమకు అందలేదని పలువురు బాధితులు ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి నారా లోకేష్‌ని కలిసి ప్రజాదర్బార్‌లో విన్నవించారు. వరద సమయంలో మంత్రి పర్యటించి ఉంటే తమకు మరింత న్యాయం జరిగేదని వారు చెప్పారు. సర్వే చేసిన ప్రకారం పరిహారం పడలేదని తెలిపారు. విజయవాడ లాగానే తమ ప్రాంతంలో వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయని, అక్కడ ఇచ్చినట్టుగానే రూ.25 వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బాధితుల గుర్తింపులో పలు లోపాలు జరిగాయని, బాధితులకు ఇస్తానన్న రూ.10 వేలు కూడా అందరికీ రాలేదని తెలిపారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ పరిశీలించి వీలైనంత త్వరగా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా తాడేపల్లి పట్టణ కార్యదర్శి గిరిజ, స్థానిక నాయకులు భ్రమరాంబ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

బార్‌ని తరలించండి : పచ్చుటి పొలాల్లో నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న విజయ బార్‌ని అక్కడి నుండి తొలగించాలని ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్టీఆర్ కట్ట నుండి మణిపాల్‌కు వెళ్లే పంట పొలాల్లో ఏర్పాటైన బార్ వల్ల తాము పలు ఇబ్బందులు పడుతున్నామని అర్జీలో తెలిపారు. గతంలో ఇక్కడ హత్యలు సైతం జరిగాయని, ప్రతిరోజూ గొడవలు, అల్లర్లు జరిగి తమకు నడిచే పరిస్థితి కూడా లేదని తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, బార్‌ని ఇక్కడ నుండి తరలించాలని కోరారు.

సిఐటియు ఆధ్వర్యంలో దుప్పట్లు, టవల్స్ పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇటీవల వరద ముంపుకు గురైన మహానాడు వరద బాధితులకు మంగళవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్ లో సిఐటియు ఆధ్వర్యంలో 700 కుటుంబాలకు దుప్పట్లు, టవల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, కార్యదర్శులు ముజఫర్ అహ్మద్, ఉమామహేశ్వరరావు, సిఐటియు నాయకురాలు కే ధనలక్ష్మి, దయా రమాదేవి, వేముల దుర్గారావు, జొన్న శివశంకర్, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, బూరగ వెంకటేశ్వర్లు, గిరిజ, నార్ని నాగేశ్వరరావు, డివి భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా క్యాలెండర్ విడుదల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా బోర్డు సమా వేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం రూపొందించిన 2024 -25 వార్షిక క్రీడా క్యాలెండర్ ను మంగళవారం ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు విడుదల చేశారు. యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలకు కేటాయించిన ఆయా క్రీడలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య కె. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, వ్యాయామ విద్యాశాఖ డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, వ్యాయామ విద్య కళాశాల యోగ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ డి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని రైల్వే ఉద్యోగులు మంగళవారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు. డిఆర్ఎం ఎం.రామకృష్ణ ప్రసంగిస్తూ స్వచ్ఛందంగా వంద మంది రైల్వే ఉద్యోగులు ముందుకు వచ్చి మొదటిసారి గా రక్తదానం చేశారన్నారు. పేద రోగులకు వైద్యం అందిస్తున్న జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ కు 100 యూనిట్ల రక్తాన్ని అందించడం ద్వారా అత్యవసర వైద్య సేవలకు తోడ్పడు తుందన్నారు. ప్రతి సంవత్సరం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం రోజున రక్తదాన శిబిరాలను డివిజనల్ రైల్వే కార్యాలయంలో నిర్వహిస్తామని తద్వారా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు బలోపేతం అవుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ గర్భిణులకుప్రసవ సమయంలో, తల సేమియా వ్యాధి గ్రస్తులకు, యాక్సిడెంట్ల సందర్భంగా రక్తం అవసరం అవుతుందని యువత ముందుకు వచ్చి రక్తం కొరతను తీర్చాలన్నారు. రైల్వే ఉద్యోగులు ముందుకు వచ్చి రక్తం దానం చేసిన వారాందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ త్రిపుర, తమిళనాడు, పశ్చిమబెంగాల్ లో స్వచ్ఛంద రక్తదాతలు అధికంగా ఉన్నారని అన్నారు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య గల వారు ప్రతి మూడు నెలలుకొకసారి రక్తాన్ని దానం చేయవచ్చని తెలిపారు. రైల్వే చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. సురేష్ కుమార్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, సీనియర్ డిపిఓ హనూర్, మానవత బ్లడ్ డొనేషన్ కమిటీ చైర్మన్ పి, గురవారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి. సుధాకర్ రావు, మానవత డైరెక్టర్స్ నల్లబోతు సాంబశివరావు, డాక్టర్ కల్పన, రమణ, డాక్టర్ సంగమేశ్వరరావు లు పాల్గొన్నారు.

అర్చక సేవా సంఘం రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా అర్చక సేవా సంఘం నాయకులు వరద బాధితుల కోసం సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.లక్ష చెక్కును మంత్రి నారా లోకేష్‌కు మంగళవారం అందించారు. ఇటీవల ఏర్పడిన తుఫాను, వరదల కారణంగా సర్వం నష్టపోయిన బాధితుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ చర్యల నిమిత్తం అందచేసినట్టు అర్చక సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, అర్చక సేవా సంఘం పల్నాడు అధ్యక్షులు చిట్యాల మల్లికార్జున శర్మ, నాయకులు చెంగోలం శేషాచార్యులు, వడ్డమాను రమణ చార్యులు తదితరులు పాల్గొన్నారు

ఫించన్లు సకాలంలో ఇవ్వకుంటే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - నకరికల్లు

పింఛన్లను లబ్ధిదారులకు సకాలంలో అందజేయకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఈ అరుణ్ బాబు తెలిపారు. మండలంలోని రూపెనగుంట్ల గ్రామంలో సోమవారం పింఛన్ల పంపిణీ పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన అద్దంకి వీరాస్వామి, కట్ల అశ్విని, వికలాంగులకు ఫించన్లు పంపిణీ చేశారు. అన్ని అర్హతలు ఉండి ఫించన్లు రాకపోతే గ్రామ సభల ద్వారా వారిని గుర్తించి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి డిఎల్ పివో వై రాజగోపాల్, ఎంపిడిఓ బండి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దారు పుల్లారావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట: పట్టణంలో సామాజిక పింఛన్ల పంపిణీ మంగళవారం దాదాపు 95 పంపిణీ చేశామని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు తెలిపారు. పట్టణ పరిధిలో 11,108 మంది లబ్ధిదారులకు రూ.నాలుగుకోట్లా 73 లక్షలా 17 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజు తప్పినవారికి రెండోరోజు పంపిణీ చేసేట్టు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు ఫించనుదారులు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల: సామాజిక ఫించన్ల పంపిణీలో భాగంగా మంగళవారం ముప్పాళ్ల గ్రామ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ యోగేశ్వరరావు ఫించన్లు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నర్సారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పఠాన్ కాశీంబీకి ఫించను అందజేశారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల: ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పిడుగురాళ్లలో

ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఫించన్లు అందజేశారు.

ప్రజాశక్తి -పెదకూరపాడు: మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంగళవారం పాల్గొన్నారు. ఖమ్మంపాడు టిడిపి నాయకులు ఆర్తిమళ్ళ వెంకటకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రూరల్ మండలం పెద్దమక్కిన గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతి పత్రాలు అందించారు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు పొల్యూషన్, కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్రశంసా పత్రాలు ప్రోత్సాహక బహుమతులను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాణి ఇందిరా ప్రియదర్శి, బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో హేమలతకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో కెజిబివి పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థినీ ఓ.హేమలత ఇటీవల స్వర్ణాంధ్ర-2047 పోటీలలో భాగంగా జరిగిన పల్నాడు జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానం సాధించారని ప్రిన్సిపాల్ పిఎల్.బాలశౌరీలు మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన హేమలత జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకున్నారని అన్నారు. డిఇఓ ఎం.వెంకటేశ్వర్లు, ఎంఇఓలు డి.బ్రహ్మేశ్వరరావు, అనీల, ప్రిన్సిపాల్ పిఎల్.బాలశౌరీలు తెలిపారు.

సబ్ రిజిస్టర్ గా వెంకటరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి

సబ్‌రిజిస్టర్‌గా వెంకటరెడ్డి ఉద్యోగబాధ్యతలు మంగళవారం చేపట్టారు. గతంలో ఆయన క్రోసూరు అమర్తలూరు మండల కేంద్రాల్లో సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలో భాగంగా అమరావతి సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటరెడ్డిని సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది సత్కరించారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో గత విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసి అనంతరం నీట్ పరీక్షలో ప్రతిభ చాటి ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన రుద్రపాటి శ్రీనిధికి పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడుతూ తమ విద్యార్థినీ శ్రీనిధి ఎంబిబిఎస్‌లో సీటు సాధించటం తమ కలశాలకు గర్వకారణమన్నారు.

ముందస్తు దసరా సంబరాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, హరీష్ చంద్ర, డాక్టర్ సదాశివరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందుకే చెకుముకి పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకే చెకుముకి పోటీలు నిర్వహిస్తున్నట్లు జెడ్‌పి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని లక్ష్మీ దుర్గ అన్నారు. పెదనందిపాడు జెడ్‌పి పాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి పోటీలలో స్థానిక లయన్స్ మాంటిసోరి సిబిఎస్ఇ స్కూల్ విద్యార్థులైన ఎస్.షర్మిల, కె.ప్రజ్వలదుర్గాసహస్ర, షేక్ అర్షియా ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలైన విద్యార్థులకు జెడ్‌పి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని లక్ష్మీ దుర్గ. శివలక్ష్మిలు జనవిజ్ఞాన వేదిక తరపున సర్టిఫికెట్లు అందజేశారు.

పెదనందిపాడు విద్యార్థులు

కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో మున్సిపల్‌కార్మికుల కనీస వేనాలు అమలు చేయాలని ఎఐటియుసి మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మారుతీ వరప్రసాద్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేశారు. కార్మికుల కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ ధర్నాలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'లో ప్రజానేతలు, అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలం పేర్లపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. గ్రామ సమీపంలో సాగు చేస్తున్న మిరప పంటను పరిశీలించారు. డ్రోన్ ద్వారా మిరప పంటకు మందుల పిచికారీ చేశారు. ఎమ్మెల్యే జీవీ స్వయంగా డ్రోన్‌ను ఆపరేట్ చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త నిశంకర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు ,టిడిపి నాయకులు జరపాల గోవింద నాయక్,పెమ్మసాని నాగేశ్వరరావు, టీప్పిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు:

యడ్లపాడు మండలంలో సొలస లింగారావుపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పర్యాటించి రైతులకు గ్రామసభ ద్వారా నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ సరిత రైతులు సాగుపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల:

మండలములోని పెదఅగ్రహారం గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమము వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, పెదఅగ్రహారం విఏఏ బి.విజయ భాస్కర్, గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు:

నత్రజని ఎరువులు అధికంగా వినియోగం ద్వారా అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని రైతు శిక్షణా కేంద్రం డిడిఏ ఎం శివకుమారీ అన్నారు. మండలంలోని కొండాయపాలెం, బొగ్గరం గ్రామాలలో మంగళవారం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు వ్యవసాయంలో సాగుపై పలు సూచనలు చేశారు.

కొమెర వీరాస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి - మాచర్ల

కామ్రేడ్ కొమెర వీరాస్వామి పోరాట పటిమను స్పూర్తిగా తీసుకుని స్థానిక సమస్యలపై పోరు సాగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఉదయం కామ్రేడ్ కొమెర వీరాస్వామి చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పారదర్శకంగా మద్యం దుకాణాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వ్యాప్తంగా 129 మద్యం దుకాణాలకు పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తామని పల్నాడు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మణికంఠ అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు, నిర్వహణ, తదితర అంశాలను వెల్లడించారు.

సీనియర్ సిటిజన్స్‌కు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సీనియర్ సిటిజన్స్‌కు వారి రక్షణ, హక్కుల కోసం ప్రత్యేక చట్టాలున్నాయని, వాటిపై వారు అవగాహన కల్గి ఉండాలని ఎజిపి జి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు జల్లా నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం ఉదయం వాసవీ వృద్ధాశ్రమంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు విడేల పుల్లారావు, వరప్రసాదు, వాసవీ ట్రస్ట్ చైర్మన్ పొలిశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గోన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాచర్ల పట్టణంలో మంగళవారం ఉదయం స్థానిక క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కె చంద్రశేఖర్‌గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చుండూరు సత్యనారాయణ, పందిరి నరసింహరావు, బచ్చు రాజ్‌కుమార్, తిరువీధి వెంకటనాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

సేవా సంస్థల కృషి అభినందనీయం

ప్రజాశక్తి కారంపూడి

స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పర్యావరణ పరిరక్షణపిలుపు మేరకు కారంపూడి వాసవి క్లబ్ తయారు చేపించిన మొక్కల పెంపకానికి విత్తనాలు సీడ్ బాల్స్‌ను ముఖ్యఅతిధి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా పర్యావరణవేత్త కోమెర. అంకారావు (జాజి) కి అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్స్ ప్యాకెట్స్ అందజేశారు .ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పొట్టి. హనుమంతరావు, జిల్లా గవర్నర్ కొలిశెట్టి.శివ సుబ్రహ్మణ్యం ,ప్రధాన కార్యదర్శి తవ్వ. నాగమల్లేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ప్రసాదరావు, అడిషనల్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి. రామారావు ,ముచ్చర్ల. రామ కోటేశ్వరరావు, జోన్ చైర్మన్ వంకాయల. కష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు కర్నాటి. నరసింహారావు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి గుడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లో ది మహాత్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు సోదరులు శ్రీపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి మహాత్మునికి గుడి కట్టించారు. గతంలో తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా చిట్యాలలో నాలుగుఎకరాలలో గాంధీకి గుడి కట్టించామని తెలిపారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గుడిని ప్రారంభిస్తామని తెలిపారు. దీనికి ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు తెలిపారు.

వృద్ధుల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ వద్దుల దినోత్సవం సందర్భంగా రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామ సచివాలయాలలో మంగళవారం వృద్ధుల ఆరోగ్యంపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.రేవతిభాయి, ఆశా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌లో తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. హర్షిని, అఖిల, మణికంఠ జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి విజేతలను అభినందించారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం పుస్తకాలను, ప్రశంసాపత్రాలను బహుమతులుగా ఇచ్చి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, అన్వర్, బుజ్జిబాబు, జాకీర్ హుస్సేన్, ఆనంద్, శ్రీనివాసరెడ్డి, నాంచారయ్య, నాగశేషు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు -2024లో భాగంగా మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్ష పెదకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో మంగళవారం నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జాన్ బాబు, కన్వీనర్ ఎస్.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన తాడేపల్లి విద్యార్థులు

ఎం.సుభాని తెలిపారు. ఈ సందర్భంగా సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదికను అభినందించారు. అలాగే పోటీలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకాకాని, ఉప్పలపాడు, నంబూరు, తక్కేళ్లపాడు, వికె.పురం సిద్ధార్థ పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే

పెదకాకానిలో టాలెంట్‌టెస్టుకు హాజరైన విద్యార్థులు

పోటీలకు అర్హత సాధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడులో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం ఎం.ఏడుకొండలు తెలిపారు. ముఖ్య అతిథిగా ఎంఇఓ ఎ హెచ్‌వి.ప్రసాద్, రాయల సుబ్బారావు పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఉపాధ్యాయులు జైఎస్ఎస్.రావు, జై విశ్వేశ్వరరావు, కోటి పద్మ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కామన్వెల్త్ పోటీలకు జ్ఞానదివ్య ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సన్ సిటీ, సౌత్ ఆఫ్రికా దేశంలో జరిగే కామన్వెల్త్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్, జూనియర్ పోటీలలో పాల్గొనే ఇండియన్ టీమ్‌లో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన నాగం జ్ఞాన దివ్య జూనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్‌లో 84 కేజీ విభాగంలో పాల్గొనడానికి అర్హత సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని మంగళవారం తెలియజేశారు. జ్ఞాన దివ్య పతకం సాధించాలని వారు ఆకాంక్షించారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గాంధీజీ జయంతి సందర్భంగా పెదనందిపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.శివప్రసాద్ ఎన్వీఎస్ నాగేశ్వరరావులు మంగళవారం తెలిపారు. సాయి మందిర్, వాసవిక్లబ్ ఆఫ్ వనితాస్, కాకతీయ యూత్. ట్రైలర్ అసోసియేషన్ చేయూత సేవా సంఘం వారి సహకారంతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నేడు మాంసం విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి - మంగళగిరి

నేడు మహాత్మాగాంధీ జయంతి కావున మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో చికెన్, మటన్, చేపల విక్రయాలను నిషేధిస్తున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ ఆలింభాష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్స్, రెస్టారెంట్లు ఎక్కడా కనిపించరాదన్నారు. లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. తాడిపత్రికి చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధులు రూ.1.10 లక్షలు, పల్నాడు జిల్లా అర్చకసేవా సంఘం ప్రతినిధి జి.కృష్ణమాచార్యులు రూ.లక్ష, వేములపల్లి శివరామకృష్ణ రూ.50 వేలు, గుంటూరుకు చెందిన ఆర్.రవి కుమార్ రూ.50 వేలు, కదిరికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధి కె.శ్రీనివాసులు రూ.20వేలు విరాళం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నారై ఐటి ఇంజినీరింగ్ కాలేజీలో అంతర్జాతీయ అహింసా దినోత్సవం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని ఎన్ఆర్ఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 18 అంతర్జాతీయ అహింసా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీజీ 155వ జన్మదినం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ కోటశ్రీనివాస్ మాట్లాడారు. దేశ స్వతంత్రంలో గాంధీజీ పాటించిన ఆహింస విధానం ప్రపంచానికి మార్గదర్శకంగా మారిందన్నారు. గాంధీజీ జన్మదిన అక్టోబర్ 2న 2014 సంవత్సరంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 10 సంవత్సరాలు అయిందన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 తేదీ నుండి, అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీహరి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర పోరాటపటిమ ప్రపంచస్థాయికి స్ఫూర్తిగా నిలిచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం పేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని

గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విద్యార్థినీ విద్యార్థులకు బుక్స్, పెన్ను క్యాప్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఫేస్ సెక్రెటరీ పారుపల్లి రమేష్ల చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. కళాశాల ఇడి పిడికిటి తిలక్ బాబు, విద్యార్థినీ, విద్యార్థులను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సత్కరించారు. కళాశాల సెక్రటరీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యార్థుల సేవా దృక్పథాన్ని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడిలు చంద్రమౌళి, రవికుమార్, నాగేశ్వరావు, రాము పలువురు హెచ్‌ఓడిలు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి - మేడికొండూరు

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బాలకార్మిక వ్యవస్థలను నిర్మూలించాలని మేడికొండూరు జెడ్‌హెచ్ఎస్‌లో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేశారు. అవగాహన ర్యాలీలో ఎంపిడిఓ, ఎంఈవో హలీం, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జయప్రద, ఉప్పలూరు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలపండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో మార్పులు లాంటివి అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి అని ఆర్‌డిఓ కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళ వారం ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. పోలింగ్‌కేంద్రాల మార్పులపై అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు.

నారాయణ స్కూల్లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్లో గల నారాయణ పాఠశాలలో మంగళవారం దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు నవదుర్గ అవతారాలతో విచ్చేసి అందర్నీ అకట్టుకున్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా మంగళవారం మంగళగిరి పట్టణంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.

పలుచోట్ల స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం పాఠశాలలో ఇంచార్జి హెచ్ఎం ప్రసూన దేవి పర్యవేక్షణలో విద్యార్థులు స్వచ్ఛత సేవ ఆకృతిని ప్రదర్శించారు. పాఠశాల చిత్రలేఖనకు ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ సారథ్యం వహించారు.

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ అంబేద్కర్ చైర్మన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. యూనివర్శిటీ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక టిజెపిఎస్ కళాశాలలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఐటిసి బంగారు భవిష్యత్ వారు వ్యర్థాల నిర్వహణపై అవగాహన శిబిరం, అనంతరం స్వచ్ఛత హి సేవా మానవహారం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్, ఐసిడిఎస్ సిడిపిఓలు కృష్ణవేణి, శ్రీవాణి, చంద్రకళ, ఐటిసి బంగారు భవిష్యత్, ఫినిష్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ, టిజెపిఎస్ సెక్రెటరి బ్రహ్మం పాల్గొన్నారు.

పరీక్ష పోస్టర్‌ను విడుదల చేసిన సిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష-2025 పోస్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష, విద్యా విధానం, మెరిట్ విద్యార్థులకు ఇచ్చే రాయితీలు, స్కాలర్‌షిప్ విధానం గురించి యూనివర్సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఇటీవల సాధించిన ప్రగతి, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అంశాలపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ప్రోపెసర్ ఛాన్సులర్, డాక్టర్ జగన్నాధరావు, వైస్ ఛాన్సులర్ డాక్టర్ సారధివర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - దుగ్గిరాల

విద్యారంగంలో విశిష్ట సేవలందించి డాక్టరేట్‌పట్టా పొందిన చింతలపూడి ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయులు ఒ.ప్రసాద్‌ను అదే పాఠశాలలో ఘనంగా మంగళవారం సత్కరించారు. ఆయన, గుర్రం జాషువా 129 జయంతి ఉత్సవాల్లో భాగంగా జాషువా అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా చింతలపూడి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కసుకుర్తి భాస్కరరావు, గ్రామస్తులు ఆయనను సత్కరించి అభినందించారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి - తెనాలి

పేదల సంక్షేమం, అభివద్ధిని కాంక్షించి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కంచర్లపాలెం, తేలప్రోలు, సోమ సుందర పాలెం గ్రామాలలో మంగళవారం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ లో ఆయన పాల్గొన్నారు.

గుంత.. ప్రమాదమని చింత..

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గుంటూరు పర్చూరు రహదారిలో పెదనందిపాడు గ్రామ సమీపాన 32.2 కిలోమీటర్ వద్ద వాడుక భాషలో 'దొంగ తూములుపై' మెయిన్‌రోడ్డులో గుంత ఏర్పడింది. ఐదు అడుగుల లోతు గొయ్యి ఏర్పడే ప్రమాదం ఉంది. గొయ్యి చిన్నదిగా ఉండి కనబడటం లేదు. అయితే వాహనాలు దీనిలో పడిపోయే ప్రమాదం ఉందని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు. దీనిని ఆర్అండ్‌బి అధికారులు వెంటనే పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులను కాపాడాలని పెదనందిపాడు సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, సభ్యులు చుక్కా యానాదులు కోరారు.

గుంతను చూపుతున్న దృశ్యం

రేపటి నుండి టెట్ పరీక్షలు

హాజరు కానున్న 18,476 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో టెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అక్టోబర్ 3 నుండి 21 వరకూ జరిగే పరీక్షలకు జిల్లాలో 18,476 మంది హాజరు కానున్నారు. వీరి కోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేరేచర్ల వద్ద యూనివర్సల్ కాలేజిలోని ఐయాన్ డిజిటల్ జోన్ ఐడిజి, వట్టిచెరుకూరు మండలం, 5వ మైలు వద్ద ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, నల్లపాడు వద్ద బాలాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట వద్ద ఉన్న మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా పరీక్షలు ఉంటాయి. ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతి ఉండదని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ తెలిపారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. అభ్యర్థులు వారి హాల్ టిక్కెట్లు, ఏదైనా గుర్తింపు కార్డు తెచ్చుకోవాల్సి ఉంటుంది. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని డిఇఒ తెలిపారు.

కళ్లం కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

వంశీకృష్ణను అభినందిస్తున్న డాక్టర్ ఉమాశంకర్ రెడ్డి, తదితరులు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.వంశీకృష్ణకు విట్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. వంశీకృష్ణ 'అడ్వాన్స్ ఐపిడిఎస్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎన్‌హ్యాన్సింగ్ సెక్యూరిటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్ హెూస్టైల్ వ్యానెట్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధనకు విట్ ప్రొఫెసర్ డాక్టర్ కర్రి గణేష్‌రెడ్డి గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, డాక్టర్ రాజీవ్ బిట్సన్ అభినందనలు తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలు విడుదల చేస్తున్న లక్ష్మణరావు తదితరులు

సైన్స్ ద్వారానే సమాజాభివృద్ధి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

సైన్స్ ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నగరస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఆదిమానవుడు ముందు నిప్పు కనుగొన్నాడని, తర్వాత చక్రం కనుగొన్నాడని, వాటి ద్వారా అప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. నేడు మనం ఉపయోగించే ప్రతి వస్తువు శాస్త్రవేత్తల కృషి వల్లే వచ్చిందన్నారు. కావున సమాజ అభివృద్ధిలో సైన్స్, శాస్త్రవేత్తల పాత్ర కీలకమైందన్నారు. కావున విద్యార్థులు సైన్స్‌పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వర్ధని కాలేజి డైరెక్టర్ జి.స్వామిగుప్త మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు.వివిధ పాఠశాలల నుండి 70 బృందాలు పాల్గొన్నాయని జెవివి నాయకులు తెలిపారు.ప్రైవేటు పాఠశాలల విభాగంలో కాటూరి పబ్లిక్ స్కూల్, కొండపల్లి పబ్లిక్ స్కూల్, విజేత స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య హైస్కూల్, జలగం రామారావు హైస్కూల్, కావటి శంకరరావు హైస్కూల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు బి.ప్రసాద్, జి.వెంకటరావు, టి.ఆర్.రమేష్, ఇ.అనిల్‌కుమార్, బి.శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించకుండా చూడాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు :రాబోతున్న దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించకుండా పర్యవేక్షించాలని, నిబంధనలు అతిక్రమించే కాలేజిలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఇంటర్ ఆర్ఐఒ జి.కె.జుబేర్‌కు వినతిపత్రం అందచేశారు. ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.యశ్వంత్, ఎస్.కే.సమీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మూడో తేదీ నుంచి దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించిందని, కానీ కొన్ని ప్రైవేటు కళాశాలలు క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతూ, వారి సెలవులను హరించే విధంగా పలు కాలేజిలు తరగతులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 3వ తేదీ నుండి అధికారికంగా సెలువులు ప్రకటించినా, అనధికారికంగా ఐదో తేదీ వరకూ తరగతులు నిర్వహించుకోవటానికి అనుమతి ఇవ్వటం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు కే.నవిత, పవన్ కుమార్, షంషెద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక అందుబాటులోకి తేవాలని 4న ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న నళినీకాంత్

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని అమలు చేసి, ప్రజలకు ఇసుక అందుబాటులోకి తేవాలని అక్టోబర్ 4న సిపియం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు పార్టీ నగర కార్యదర్శి కె.నళినీకాంత్ తెలిపారు. ధర్నా జయప్రదం కోరుతూ మంగళవారం గుజ్జనగుండ్ల సెంటర్‌లో, సుద్దపల్లి డొంకలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలలో ప్రచార చేపట్టారు. ఈ సందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తట పటాయిస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వం ఇసుక ద్వారా ప్రజల నుండి భారీగా డబ్బు దోచుకుందని, మా ప్రభుత్వం రాగానే వెంటనే ఉచితంగా ఇసుకను అందిస్తామని టిడిపి హామీ ఇచ్చిందని, కానీ గతం కంటే ఎక్కువ రేటుతో కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. అక్రమంగా ఇసుక రేటును పెంచి ప్రజలను దోపిడీ చేస్తున్న దళారులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇసుక అందుబాటులో లేక కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ఒక్క కార్మికుడికి కూడా లబ్ది చేకూర్చలేదని, ఈ ప్రభుత్వమైనా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.8 కోట్లను విడుదల చేసి, కార్మికుల క్లైమ్స్ సెటిల్ చేచాలని కోరారు. ప్రచార కార్యక్రమాలలో నాయకులు కె.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, పి.దీవెనరావు, బి.సత్యనారాయణ, షేక్ ఖాశింవలి, ఆది నికల్సన్, షేక్ బాషా, గోనె లూథర్ పాల్, దొడ్డా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, బిల్డర్ల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు క్రెడాయ్ వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఇసుక అందుబాటులో లేక కార్మికులు, బిల్డర్లు ఇబ్బంది పడుతున్నారని, ఇసుక అందు బాటులోకి తేవాలని క్రెడాయ్ ఆంధ్ర ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి కోరారు. మంగళవారం క్రెడాయ్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఇసుక అందు బాటులో లేక పోవటం వల్ల నిర్మాణం రంగం ఆగి పోయిం దన్నారు. దీంతో కార్మికు లకూ పని ఉపాధి లేదని, కార్మికులు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కావున త్వరితగతిన ఇసుక రీచ్‌లు ప్రారంభించి ఇసుక అందు బాటులోకి తేవాలని కోరారు. క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ మామిడి రాము మాట్లాడుతూ ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టారని, కానీ ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ కావట్లేదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పం దిస్తూ పది, పదిహేను రోజుల్లో ఇసుక రీచ్‌లు ఓపెన్ చేస్తామని, త్వరలో ఇబ్బందులు తీర తాయని చెప్పారు. కార్య క్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ టి.వినోద్‌రెడ్డి, వి.శివనాగేశ్వరరావు, ఈసీ మెంబర్స్ పి.సాహిత్, ఎం.శంకర్ రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు

బిఎస్ఎన్ఎల్‌ను ఆదరించాలి

రజతోత్సవం సందర్భంగా గుంటూరులో ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు

టెలికాం డిపార్ట్‌మెంట్ నుండి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థగా భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మంగళవారం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. చంద్రమౌళీ నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి కొరిటపాడు, లక్ష్మీపురం, గార్డెన్స్ మీదుగా తిరిగి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకూ నిర్వహించిన ర్యాలీలో ఉద్యోగులు ప్రత్యేక టీషర్లు ధరించి, ప్లకార్డులు పట్టుకొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ 2000 సంవత్సరం అక్టోబర్ 1న టెలికాం డిపార్ట్ నుండి బిఎస్ఎన్ఎల్ ఆవిర్భవించిందన్నారు.గడిచిన ఈ కాలంలో కమ్యూనికేషన్ ప్రపంచంలో గట్టి పోటీ ఎదుర్కొని, ఒడిదుడుకులు దాటి, కొత్త నైపుణ్యం నేర్చుకొని వినియోగదారులకు సేవలు అందిస్తుందన్నారు. ల్యాండ్‌లైన్ నుండి ఇంటర్నెట్ లీజ్డ్ లైన్ వంటి అనేక మల్టీపుల్ సేవలు అందిస్తుందని చెప్పారు. ఇప్పటిదాకా 4 మిలియన్ల కష్టమర్లకు చేరిందని, రాబోయే 2025 మార్చి నాటికి ఐదు మిలియన్ల కష్టమర్లకు చేరాలన్నది తమ ఆకాంక్ష అని తెలిపారు. గుంటూరు పరిధిలో 38వేల కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 2జి, 3జి టవర్లను స్వదేశీ 4జిగా మార్చుతున్నామని, గుంటూరు ఏరియాలో 656 టవర్స్ ఉన్నాయని, వాటిలో 175 టవర్స్‌లో 4జి స్థాపించి పరీక్ష జరుగుతుందని చెప్పారు. మిగిలిన 481 టవర్స్‌లోనూ 4 జి ప్రారంభిస్తామని చెప్పారు. పాత టవర్స్ కాకుండా మరో 60 కొత్త టవర్స్ ఏర్పాటు చేసే ప్రణాళిక ఉందన్నారు. స్వదేశీ 4జి టెక్నాలజీతో బిఎస్ఎన్ఎల్ ఆదాయం పెరుగుతుందని, 4జిని సులభంగా 5జికి మార్చవన్నారు. కావున వినియోగదారులు బిఎస్ఎన్ఎల్‌ను ఆదరించాలని కోరారు.

ఫిలాసఫీ అధ్యయనం విస్తృతం కావాలి

కొత్తా సచ్చిదానందమూర్తి సంస్మరణ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

పరిశోధకులకు ధ్రువ పత్రాలు అందజేస్తున్న చల్లపల్లి స్వరూపరాణి

నేటి ఆధునిక జీవన శైలిలో తత్వశాస్త్రాన్ని అనుసరించేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో ఏషియన్ ఫిలాసఫీస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూప రాణి మాట్లాడుతూ ఫిలాసఫీ అధ్యయనంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా సచ్చిదానందమూర్తి కేంద్రంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రొఫెసర్ నారాయణ చక్రవర్తి మాట్లాడుతూ కేవలం సదస్సుల ద్వారా తత్వశాస్త్రాన్ని బోధించలేమని తత్వశాస్త్రాన్ని కలిగి ఉండాలంటే విభిన్న రకాల బోధనా పద్ధతులను అనుసరించాలని పేర్కొన్నారు. ప్రొఫెసర్ తారీఖ్ ఇస్లామ్ మాట్లాడుతూ తత్వ శాస్త్ర బోధన విభిన్న మార్గాల్లో జరగాలన్నారు. ప్రొఫెసర్ అశోక్ వోహ్రా మాట్లాడుతూ తత్వ శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలంటే కనీస అవగాహన ఉండాలని, నూతన పద్ధతుల్లో తత్వ శాస్త్రాన్ని అవగతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ రెండు రోజుల సదస్సుకు సంబంధించి ప్రత్యేక పుస్తకాన్ని ముద్రిస్తామని పేర్కొన్నారు. ఈ సదస్సులో కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తి రావు సదస్సు నిర్వహణకు అవకాశం కల్పించిన వీసీ ప్రొఫెసర్ గంగాధరరావు, రెక్టర్ ప్రొఫెసర్ రత్న షీలా మణి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి .సింహాచలం ఆయా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రెండు రోజుల సదస్సులో ఆలోచింపజేసే పరిశోధనలు వచ్చాయని తత్వ శాస్త్రాన్ని కలిగి ఉండేందుకు పరిశోధనలు ఏ విధంగా దోహద పడతాయో నేటి పరిశోధకులు పంపిన పరిశోధన పత్రాలు నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొత్త సచ్చిదానందమూర్తి విభాగం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో విస్తృత అధ్యయనాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న అతిథులను సన్మానించారు. పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ జార్జి విక్టర్, వర్సిటీ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి .వెంకటేశ్వర్లు, దూరదర్శన్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జి. కొండలరావు, ప్రొఫెసర్ కె. రమేష్, ప్రొఫెసర్ సి .వెంకటాచలం, ప్రొఫెసర్ వై. అశోక్ కుమార్, ప్రొఫెసర్ సి ఎస్ ఎన్ రాజు, డాక్టర్ దివ్య తేజోమూర్తి, డాక్టర్ కే. సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.